జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
మంగళవారం | 7 | ఏప్రిల్ | 2026 • పేజీలు : 11



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో

మిగతా 2 లో...



# పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుణ్యక్షేత్రంలోని సరస్వతి అంత్య పుష్కరాలకుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్నిఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరిలతో కలిసి సరస్వతి ఘాట్, మ్యూజియం, మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న విగ్రహాలు పరిశీ లించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పిఆర్ ఇంజినీరింగ్, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య, ఆర్టీసి అధికారులతో శాశ్వత, తాత్కాలిక పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా చేపట్టిన శాశ్వత, తాత్కాలిక పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ తాత్కాలిక మరుగుదొడ్లు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సరస్వతి పుష్కరాలలో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. మే మొదటివారంలో

మిగతా 2 లో...



# ఈవీఎంల భద్రతకు నూతన గోదాం ప్రారంభం

- ఎస్ ఐఆర్ మ్యాపింగ్ కు రాజకీయ పార్టీల సహకారం అవసరం
- సీఈఓ సుదర్శన్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఆధునిక సదుపాయాలతో నూతన గోదాంలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని రెడ్ క్రాస్ సమీపంలో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల భద్రపరిచే గోదాంను సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి గోదాంను ప్రారంభించిన అనంతరం నిల్వ గదులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి భవన ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గోదాం నిర్మాణం ఈవీఎంలను సురక్షితంగా నిల్వ చేయడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 24 గంటల భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ

మిగతా 2 లో...

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు

మిగతా 2 లో...

# ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి 144 సెక్షన్ అమలు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని

మిగతా 2 లో...

## ఈవీఎంల భద్రతకు నూతన గోదాం ప్రారంభం





(మొదటి పేజీ తరువాయి...)

పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు వంటి అన్ని చర్యలు అమల్లో ఉంటాయని చెప్పారు. గోదాంను ఓపెన్ చేసే ప్రతి సందర్భంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే ప్రక్రియ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ముందుగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల వివరాల మ్యాపింగ్ చేపడతామని చెప్పారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకమని పేర్కొన్నారు. ప్రతి పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ ఏలు) నియమించి, స్థానిక స్థాయిలో సమాచారాన్ని సరిచూసి అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, గోదాంలో సీసీటీవీ, ఫైర్ సేఫ్టీ వంటి అన్ని భద్రతా ప్రమాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎనుమాముల మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్ ల నుంచి ఈవీఎంలను కొత్త గోదాంనకు పటిష్ట భద్రత మధ్య తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించాలని కోరారు. కార్యక్రమం అనంతరం సుదర్శన్ రెడ్డి, బీహార్ అదనపు సీఈఓ ప్రశాంత్ కుమార్ లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



(మొదటి పేజీ తరువాయి...)

ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డీఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డిఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యా శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 27 వరకు జరిగే ఓపెన్ స్కూల్ పది పరీక్షలకు 4 పరీక్షా కేంద్రాల్లో 833 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 9 పరీక్షా కేంద్రాల్లో 2041 మందితో కలిపి మొత్తం 13 పరీక్ష కేంద్రాల్లో 2874 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ లు 13, డిపార్ట్మెంటల్ అధికారులు 13 మందిని నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎంలు ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేయాలని, రెండు రూట్లలో ఇద్దరు రూట్ అధికారులను కేటాయించాలని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి సెంటర్ కు బందోబస్తును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం స్వాతి, ఏసీజీఈ రవి కుమార్, ఏపీఓ శ్రీధర్, విద్యుత్, పోస్టల్ శాఖ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి




(మొదటి పేజీ తరువాయి...)

పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్, బారికేడ్లు ఏర్పాటుతో పాటు నదిలో భక్తులు భద్రతకు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పీఠాధిపతులచే యాగం కార్యక్రమాలు నిర్వహించాలని షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు. ఆహ్వాన పత్రికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అడ్వైజర్ గోవిందహరి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్టీసీ, వైద్య, విద్యుత్తు, పర్యాటక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

భూ సేకరణ ప్రక్రియపై రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్ మరియు మెగా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అవసరమైన గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభల్లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ కు అనుబంధంగా ఉన్న కాలువలు మరియు ఇతర అవసరాల కోసం భూములు సేకరించబడుతున్నట్లు ఆయన తెలిపారు. సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమకుమారి, ఇరిగేషన్, రెవెన్యూ, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం : సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**కొడకండ్ల, ఏప్రిల్ 06 ( ప్రజాజ్యోతి)** : మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ లో ప్రజలకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం గ్రామ కార్యదర్శి ఆంజనేయులుతో కలిసి మార్కెట్ ను పరిశీలించారు. ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి చర్చించారు. ముఖ్యంగా మహిళల కోసం మరుగు దొడ్లు, తాగు నీరు, లైట్ లు, గ్రౌండ్ లెవెలింగ్ పనులను త్వరలో చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అందె అరుణ్ కుమార్, వెంకన్న, ప్రేమలత ధర్మేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ జంగిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ల అనుమతులు రద్దు చేయాలి

**శాయంపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో గుట్టల విధ్వంసాన్ని నిరసిస్తూ ఇప్పటికే ఒక గుట్టను కనుమరుగు చేసిన శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్లను తక్షణమే మూసివేయాలని, కొత్తగా పెద్దగుట్టపై మరో క్రషర్ ఏర్పాటు చేసేందుకు కొందరు చేస్తున్న ఆలోచనను విరమించుకోవాలని సోమవారం పత్తిపాక సెంటర్ వద్ద ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు ఆధ్వ ర్యంలో రైతులు నిరసన చేపట్టారు. "" "మన పత్తిపాక గుట్టలను కాపాడు కుందాం" అనే కరపత్రాన్ని విడుదల చేశారు. పార్టీలకు అతీతంగా మద్దతును ప్రకటించారు. ఈ సంద ర్భంగా మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజి రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఘంట శ్యామ్ సుందర్ రెడ్డి మా ట్లాడు తూమా గ్రామంలోని సహజ వనరు లను కాపాడుకోవడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసా గిస్తాం అన్నారు. ఇప్పటికే రెవిన్యూ, కలెక్టర్ తో పాటు సంబంధితశాఖలకు



వారు తమ ఆవేదనను స్టోన్ క్రషర్ వల్ల జరుగుతున్న ఇబ్బందులను వివరిస్తూ వినతిపత్రాలు అందించామన్నారు. పత్తిపాక గ్రామ సహజ వనరుల పరిర క్షణ కోసం పరితపిస్తున్న వారికి రాష్ట్ర వ్యాప్త మద్దతు అవసరమని భావిస్తు న్నాం ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్ర కృతి ప్రేమికులు, పర్యావరణ వేత్తలు పత్తిపాక శివారులో జరుగుతున్న గుట్ట ల విధ్వంసాన్ని సందర్శించాల్సిన అవ సరం ఉందన్నారు. శ్రీ వెంకటేశ్వర క్రషర్ వలన బోర్ బ్లాస్టింగ్ నిర్వహణ ఇదే తరహా స్టోన్ క్రషర్ల నిర్వాహణ, గుట్టల విధ్వంసం జరుగుతుంది. గుట్టల విధ్వంసం వల్ల పంటపొలాలు దెబ్బతింటున్నాయని, భూగర్భ జలా లు అడుగంటిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఒక గుట్ట కనుమరుగు కాగా, కొత్తగా మరో గుట్టకు స్టోన్ క్రషర్ ఏర్పాటు చేస్తే మరింత నష్టం జరిగే అవకాశం లేకపో లేదు అన్నారు. గీత కార్మికుల జీవనో పాధి కూడా దెబ్బతింటోందని, క్రషర్ల నుండి వచ్చే ధూళి వల్ల తాటి చెట్లు పాడైపోతున్నాయని స్థానికులు ఆవే దన చెందుతున్నారు. సమీపంలోని కుంటలు దెబ్బతినడం వల్ల చేపల పెంపకంపై ఆధారపడిన ముదిరాజ్ లు తీవ్రంగా నష్టపోతారని, అక్రమ క్వారీయింగ్ వల్ల పెద్దగుట్ట ఉనికి కోల్పోతోందని, దీనివల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని స్థానికుల ఆవేద నలో న్యాయం ఉంది.తమ జీవనాధార మైన భూములను ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేనప్పటికీ స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చే యడం సరైనది కాదని దీనిపై ఉన్నతా ధికారులు సంబంధితశాఖల అధికా రులు తగు చర్యలు తీసుకోవాలని. ప్ర స్తుతం కొనసాగుతున్న స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్లను వెంటనే నిలిపివే యాలని, పెద్దగుట్టపై కొత్త క్రషర్ ఏర్పా టుకు జరుగుతున్న ప్రయత్నాలను తక్ష ణమే విరమించుకోవాలని, జిల్లా కలె క్టర్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి లో పర్యటించి రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లెబో యిన రవి, పల్లె పోయిన సుధాకర్, భాస్కర్, అశోక్ , రవికుమార్, రఘు పతి, శ్రీనివాస్ , పెద్దమనిషి రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బగ్గిరవి, కాంగ్రెస్ నాయ కులు బగ్గీ బిక్షపతి,అంకేశ్వరం కుమా రస్వామి, చల్లా సమ్మిరెడ్డి, బండ నారా యణరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కొడి మాల సంతోష్, పెండల కిరణ్,ఎర్ర తిరుపతిరెడ్డి , లక్కం బిక్షపతి, పోతు గంటి సాంబరాజు, పోతుగంటి సుభా ష్ యూత్ నాయకులు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**హసన్‌పర్తి,ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హసన్‌పర్తి మండ లంలోని వంగపహాడ్, నాగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొను గోలు కేంద్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, నగరా భివృద్ధి సంస్థ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి సోమవారం ప్రారంభిం చారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పంటకు తగిన ధర లభించేలా ముంద స్తుగా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కేంద్రాల ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన ధరలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మధ్యవర్తుల ద్వారా నష్టపోకుండా రైతులు నేరుగా కేంద్రాలకు పంట తీసుకు వచ్చి విక్రయించాలని సూచించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్య మని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశాభివృద్ధి సాధ్యమని, అందుకే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. వ్యవసా యాన్ని లాభదాయకంగా మార్చేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. పంటలకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటూ కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి పక్షాన నిలిచి సమస్య లను పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు.అనంతరం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల శిక్షణ తరగతులకు హాజరై వారితో మాట్లాడి ఒక మొక్క నాటారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ సంద రాజు లావణ్య సంతోష్, సీతానగరం సర్పంచ్ సునీత రమేష్, ఆత్మ కూరు మార్కెట్ ఉపాధ్యక్షుడు తంగేళ్లపెల్లి తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి సుమనదేవి, మండల పరిషత్ అధి కారి కరుణాకర్‌రెడ్డి, తహసీల్దార్ కిరణ్, పెగడపల్లి సహకార సంఘం ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ అధికారి అనురాధ, బీసీ విభాగం అధ్యక్షుడు నక్క రవి, మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ అన్వర్ ఖాన్, మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్, కాంగ్రెస్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, మాదం దేవేందర్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శాయంపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండలంలోని మైలారం గ్రామంలో సోమవారం బిజెపి జెండాను మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పార్టీ స్థాపకుల త్యాగాలు, సేవలను గుర్తు చేశారు. దేశాభివృద్ధి దిశగా బిజెపి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, ఉప్పు రాజు, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్ మండల కార్యదర్శి మేకల సుమన్, భూత అధ్య క్షులు కన్నేబోయిన రమేష్, బాసాని నవీన్, నూనె వెంకటేష్ పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్



**దామెర, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్ వ్యక్తు లను దామెర పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం దామెర ఎస్.ఐ. కొంక అశోక్ తన సిబ్బంది తో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని లాదల్ల గ్రామ శివారు శ్రీ అన్నపూర్ణ రైస్ మిల్లు కు సమీపం లో సిరి క్రషర్ కు వెళ్ళు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీ చేస్తుం డగా నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన మేకల అనిల్ కుమార్ మరియు బైరపాక రాజేష్ బైక్ పై వస్తూ పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పట్టుకొని వారి వద్ద 210 గ్రాముల గంజాయి ఉండగా వారిని అదుపులోకి తీసుకొని విచారిం చారు. వీరిద్దరూ బొల్లికుంట వద్దకు వెళ్ళి కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన బుస్స అరవింద్ మరియు అతని స్నేహితుడు భూపాలపల్లి కి చెందిన ఊకంటి పూర్ణచందర్ రెడ్డి @ సన్నీ రెడ్డి ల వద్ద ఇట్టి గంజాయి కొనుగోలు చేసి తీసుకు వస్తున్నట్లుగా తెలుపగా నేరము ఒప్పుకోలు మరియు స్వాదీన పంచనామా నిర్వహించి వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఇద్దరు నేరస్థులను రిమాండ్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్, న్యూసెన్స్ చేసిన వ్యక్తులకు జరిమానా

**శాయంపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డుపై న్యూసెన్స్ చేసిన వ్యక్తులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన వ్యక్తులకు భారీ జరిమానా విధించినట్టు ఎస్సై పరమేష్ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట పోలీస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన కొందరు వ్యక్తు లకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన వ్యక్తులకు న్యూసెన్స్ చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. దీంతో మండలంలోని సూర్య నాయక్ తండాకు చెందిన జరుపుల కిరణ్ నాయక్, దామెర మండలం వెంక టపురం గ్రామానికి చెందిన గోల్కొండ నరేష్ కు సోమవారం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, శ్రీవల్లి శైలజ వారికి జరిమానా విధించి మరోసారి మద్యం తాగి వాహనం నటితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారని తెలిపారు.

## ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన గ్రామ సర్పంచ్ ఆర్థిక సహాయం

- మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, మండల సర్పంచులు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామ సర్పంచ్ మాట్ల లింగయ్య గ్రామపంచాయతీ బావి మోటర్ రిపేరు చేసి బావిలో దించుతుండగా ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడడం జరిగింది. అందుకు సహాయంగా ఎల్కతుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు మరియు తిమ్మాపూర్ సర్పంచ్ ముప్పు మానస మహేం దర్, బావుపెట్ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, పెంచికల్పేట్ సర్పంచ్ ముప్పు శైలజ శ్రీనివాస్, జీలుగుల సర్పంచ్ గణబోయిన సృజన రాజు యాదవ్, కేశవా పూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, జగన్నాధపురం సర్పంచ్ పంజాల యాదగిరి గౌడ్, సూరారం సర్పంచ్ భాష బోయిన లీల కొమురయ్య యాదవ్, రామకృ ష్ణాపూర్ సర్పంచ్ బొంత రమేష్, శాంతినగర్ సర్పంచ్ రాయప్ప రెడ్డి అందరూ కలిసి 50,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.

# అర కిలోమీటర్ రోడ్డులో అరవై గుంతలు

- ఖిలా వరంగల్ తూర్పు కోటలో ప్రజల ఆగ్రహం

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పు కోట ప్రాంతంలో రహదారి పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. హనుమాన్ గుడి జంక్షన్ నుంచి కోట వరకు ఉన్న సుమారు అర కిలోమీటర్ రోడ్డులో అరవైకి పైగా గుంతలు ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి ప్రస్తుతం ప్రజలకు నిత్య నరకయాతనగా మారింది. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ఒక అడుగు ముందుకు వేయడానికే భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై సోమవారం గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్‌లో బీజేపీ నాయకులు స్థానికులతో కలిసి నిరసన చేపట్టారు. రోడ్డులోని గుంతలపై పూలు జల్లుతూ వినూత్నంగా తమ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ఈ రోడ్డుకు శంకుస్థాపన జరిగినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా స్పందించారు. "రోడ్లు ఇలా ఉంటే ప్రజలు ఎలా జీవిస్తారు? అభివృద్ధి ఎక్కడ?" అని ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, ఖిలా వరంగల్ మండల ఉపాధ్యక్షులు నాంద్రే అమర్‌నాథ్, మండల ప్రధాన కార్యదర్శి గొల్ల రాజుకుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బోలుగొడ్డు సతీష్, యువ మోర్చా అధ్యక్షులు గట్టికొప్పుల వంశీ, సోషల్ మీడియా ఇంచార్జి సంగరబోయిన రంజిత్, బూత్ కోఆర్డినేటర్ ముడిదే రఘునాథ్, బూత్ అధ్యక్షులు బోళ్ల కిరణ్, దేవర కమలాకర్, బోలుగొడ్డు అమృత్, మైదం రాజు, గన్నారపు రవి, సీనియర్ నాయకులు పెసరు కుమార్, చింతం రమేష్, బిల్ల కిషోర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బేర నరేందర్, బొమ్మిడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఎన్నిక

**శాయంపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:** మండలంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మారపెల్లి క్రాంతి కుమార్,కార్యదర్శి గా మొగ్గం సుమన్, ఉపాధ్యక్షులుగా మారపల్లి సుధాకర్ ట్రెజరర్ గా మారపల్లి విజయ్,సహాయ కార్యదర్శిగా పెంబర్తి భరత్ చంద్ర,గౌరవ సభ్యులుగా అంకేశ్వరపు ఐలయ్య,రేణుకుంట్ల సదయ్య,అరికిల్ల దేవయ్య,మారపల్లి మోహన్, కొమ్ముల సతీష్, లను ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవ కమిటీ యొక్క ఉద్దేశం శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ ఏర్పాటు, అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా గ్రామాల్లోకి తీసుకువెళ్లడం, అంబేద్కర్ విగ్రహాలని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం ఆయన యొక్క ఆశయాలను ప్రజలకు వివరించడం దళిత బహుజన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఆ సమస్య పైన పోరాటం చేసి న్యాయం జరిగేలా చూడటం, అని అన్నారు. ఏప్రిల్ 14 న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించడం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టే దిశగా మన హక్కులను గుర్తు చేస్తూ చట్టాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ఈ కమిటీ ఉద్దేశం అని అన్నారు.ఈ యొక్క కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని మా ఎన్నికలకు సహకరించిన కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ కోటి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

- సాయి చరణ్ మృతి కుటుంబానికి తీరనిలోటు
- 50 కేజీల బియ్యం అందజేత




**రాయపర్తి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో సోమవారంన్యూస్ రిపోర్టర్ బొమ్మేదేని కోటేశ్వర్ కుమారుడు సాయి చరణ్ అనారోగ్యంతో మరణించంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడీ.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు అయిన గాదె రవీందర్ రెడ్డి, లక్కం కుమార్, గూడ రాజు, గిరుక రాజీరెడ్డి, పెండ్లీ సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రి కుక్క సంచారం.. బూర్గుమల్లలో మహిళపై దాడి

- గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



**పర్వతగిరి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)**పర్వతగిరి మండలంలోని బూర్గుమల్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో ఒక ఎర్రి కుక్క సంచారం ప్రజల్లో తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. బూర్గుమల్ల నుండి కల్లెడ చెరువు కట్ట వరకు ఈ కుక్క తిరుగుతూ కనిపిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ కుక్క నల్లని రంగులో ఉండి, బూడిద రంగు మచ్చలు కలిగి ఉండటం విశేషం. ముఖ్యంగా ఈ కుక్క ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఎప్పుడూ నోటి నుండి సొల్లు కారుస్తూ ఉండటం, ఎటూ నిలకడ లేకుండా పరిగెడుతూ ఉండటం, ఎదురుపడిన వారిని బిత్తిరిగా చూస్తూ కరవడానికి ప్రయత్నించడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి.ఇదే కుక్క బూర్గుమల్ల గ్రామానికి చెందిన రాపాక బచ్చమ్మ అనే మహిళను సోమవారం ఉదయం కరిచిన ఘటన చోటుచేసుకుంది. గాయపడిన ఆమెను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భయం నెలకొంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు సూచిస్తున్నారు. గ్రామ ప్రజలు ఈ ఎర్రి కుక్కను వెంటనే పట్టుకుని నియంత్రించాలని పంచాయతీ మరియు పశువైద్య శాఖ అధికారులను కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాలామృతం పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు

- ఐసిడీస్ సూపర్ వైజర్ సుజాత



**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (ఏప్రిల్ 06)**అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించి బాలామృతం పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అన్నారు. సోమవారం మండలంలోని పర్లపల్లి సెక్టార్ పరిధిలోని పెద్దకోమటి పల్లి అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.6 నెలల నుండి 3 సంవత్సరాల వయసు గల చిన్నారులు, కిశోర బాలికలకు బాలామృతం చిక్కి ప్యాకెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో అందించి ఆహారంలో అనేక విటమిన్లు, పోషకాలు ఉండి పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. కిశోర బాలికలు రక్తహీనత సమస్యకు గురికాకుండా ఉండేందుకు చిక్కి ప్యాకెట్లను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తల్లుల సమక్షంలో పిల్లల ఎత్తు, బరువులు కొలిచి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రతి నెల పిల్లల ఎదుగుదలను గమనించడం చాలా అవసరమని 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత, స్కూల్ టీచర్ సుమలత, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బీజేపీ 47 వ ఆవిర్భావ దినోత్సవం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రాం శెట్టి మనోజ్ మాట్లాడుతూ భారతీయ జన తా పార్టీ 1980 వ సంవత్సరంలో ఏప్రిల్ 6 న స్థాపించబడి అంత్యోదయ లక్ష్యంతో ఏకత్మాత మనవవాదం సిద్దాంతంగా పని చేస్తూ నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీ గా అవతరించిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు అంక్కరి రాజేందర్,ఓబీసీ మోర్చ ప్రెసిడెంట్ సాగర్ల రవి,వార్డ్ సభ్యులు సోన్నారి శ్యామ్,మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- ముఖ్యఅతిథిగా రాణా ప్రతాప్ రెడ్డి




**నర్సంపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ 46 వసంతాలు పూర్తి చేసుకుని 47 వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలో 200 పోలింగ్ బూత్ లలో బీజేపీ శ్రేణులు బీజేపీ జెండాను అట్టహాసంగా ఆవిష్కరించారు.ఇందులో భాగంగా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి,పార్టీ శ్రేణులకు,నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం – ధర్మం కోసం,ప్రజల కోసం, చివరి వ్యక్తి సంక్షేమం కోసం ఏర్పాటు అయిన భారతీయ జనతా పార్టీ నేటి వరకు నిరంతరం ప్రజల కోసమే పని చేస్తోంది. ప్రజల సమస్యలు, వారి ఆశలు, వారి భవిష్యత్తు ఇవన్నీ మా పార్టీకి ప్రాధాన్యత. ఈ భావజాలాన్ని గ్రామం నుంచి నగరం వరకు తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యం."అలాగే ఆయన ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఇంకా బలంగా పని చేయాలని, బిజెపి సిద్ధాంతాలు సర్వసామాన్యులకు చేరేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,కుంభం కోమల్ రెడ్డి,మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పట్టణ కౌన్సిలర్ జూలూరి రోజా రాణి,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు,మండల కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ



**తరిగొప్పుల ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి :**భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 47వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అభివృద్ధి, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06 ( ప్రజాజ్యోతి) :** గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 286 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షోలోన్ , ఆర్డీఓ స్టేషన్ఘన్పూర్ వెంకన్న, డీఆర్డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనానికి “ఈట్ రైట్ - వాక్” ర్యాలీ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06 ( ప్రజాజ్యోతి ):** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద నుంచి హైదరాబాదు రోడ్డు నందు లైఫ్ కేర్ ఆసుపత్రి వరకు ఈట్ రైట్ – వాక్ ర్యాలీని చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీలో అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని “ఈట్ రైట్ – లివ్ హెల్తీ” వంటి నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఆహార భద్రత అధికారి సుధీర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డా. అశోక్ కుమార్, డా. కమల్ హాసన్, ఎంఈఓ, ఉపాధ్యాయులు, పీఈటీలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, హోటల్ ఓనర్ లు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మగుడికి నాలుగు గుంటల భూమి విరాళం

- సర్పంచ్ గణేష్ సమక్షంలో విరాళం అందించిన ఏపూరి రామచంద్రరావు



**వెంకటాపూర్ ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వరపల్లె గ్రామంలో పోచమ్మతల్లి గుడికి మల్లయ్యపల్లె గ్రామ సర్పంచ్ జాటోత్ గణేష్ సమీక్షంలో ఏపూరి రామ చంద్రరావు తన నాలుగు గంటల భూమి విరాళంగా అందజేసినట్లు మల్లయ్య పల్లె గ్రామ సర్పంచ్ జాటోత్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ.. ఏపూరి రామచంద్రరావు పెద్ద మనసుతో పోచమ్మ గుడికి నాలుగు గంటల భూమిని ఇవ్వడం సంతోషంగా ఉందని, అలాగే పోచమ్మ గుడిపై తనకున్న భక్తిని తెలియజేస్తుందని తెలిపారు. పోచమ్మగుడి కోసం నాలుగు గుంటల భూమిని విరాళంగా అందించిన ఏపూరి రామ చంద్రరావుకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దీంతో గ్రామస్తులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వర్ధన్నపేట, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి:** వర్ధన్నపేట మండలం, కడారి గూడెం, కట్ర్యాల గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయా బూత్ అధ్యక్షులు పింగిలి రాజేందర్ రెడ్డి. చిక్కొండ రాజు. శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమార్ రాజా పార్టీ జెండాలనుఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పన్నెండు సంవత్సరాల నుంచి భారతదేశాన్ని సుభిక్షంగా సురక్షతంగా పరిపాలిస్తూ ప్రజలకు సబ్కా సాత్. సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే నినాదంతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలోకి నడిపిస్తూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చే విధంగా అంత్యోదయ పథకాన్ని అమలు చేస్తూ చిట్ట చివర ఉన్న వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేర్చే విధంగా గరీబ్ కళ్యాణ్ యోజన అమలు చేస్తూ దేశ అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. పింగిలి సంపత్ రెడ్డి. కుందూరు మల్లారెడ్డి. చెంగల చిరంజీవి. సుల్తాన్ రాజు. వంగాల రాజేందర్ రెడ్డి. ఇటికాల ప్రశాంత్. వద్దే దేవేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందిన పార్టీ బీజేపీ

- గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** సిద్ధాంతిక నిబద్ధత తో క్రియాశీల రాజకీయాలు నెరుపుతూ ప్రజల మన్ననలు పొంది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్రెడ్డి, పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గత 46 సంవత్సరాల క్రితం 1980 ఏప్రిల్ 6 న దేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అంత్యోదయ సిద్ధాంత ప్రాతి పదికన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అవినీతి రహిత పారదర్శకత పాలనతో దేశాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. నాడు దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ సుపరి పాలనకు బాటలు వేస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర గామిగా నిలబెట్టేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రాబోవు రోజుల్లో యువత మహిళలలు, రైతులు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం సాధిస్తుందని నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగిరేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, కుంభం కోమల్ రెడ్డి, బాల్నే జగన్, దుగ్యాల సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్ర చారి, పులిపాక అశోక్, శోభన్, చిల్వేర్ అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, ఆముదాల రమేష్, సామల సాయి, నూనె రంజిత్, కట్ల మహేందర్, నరసయ్య, అల్లం నిఖిల్, వేల్పుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన నూతన తహసిల్దార్, నయాబ్ తాహసిల్దార్

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 6,** కరీంనగర్ జిల్లా ఎన్ఫోర్స్మెంట్ విభాగం నుండి బదిలీపై చిట్యాల తహసీల్దారుగా తుకుంట్ల వసంతరావు బాధ్యతలు చేపట్టారు. జి ల్లాలోని పలిమెల మండలం నుండి బదిలీపై నయాబ్ తాహసిల్దార్ గా మూడవ అ నిల్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తహసిల్దారుగా బాధ్యత లు నిర్వహించిన ఇమాం బాబా షేక్ జిల్లాలోని పలిమెల మండలం కు బదిలీపై వెళ్లారు.





# ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06 ( ప్రజాజ్యోతి ):** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో ఆహార నిర్వాహకులకు వంటవాళ్లు, పాఠశాల, వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది కి ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహార భద్రతా అంశాలపై వివరణ : ఈ సందర్భంగా ఆహార పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, సరైన ఆహార నిర్వహణ విధానాలు, ఆహారంలో కలిగే ప్రమాదాల గురించి, ముఖ్యంగా రసాయన జీవ సంబంధ, హానికర అంశాలు ఎలా ఆహారాన్ని ప్రభావితం చేస్తాయో ట్రైనర్ తెలియజేశారు. ఆహారం కలుషితత ఎలా జరుగుతుందో, దానిని నివారించే మార్గాలను సూచించారు. ఆహార భద్రతా చర్యలు – పాటించాల్సిన నియమాలు : ఆహారాన్ని తయారు చేసే వారు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆప్రాన్, హెడ్ క్యాప్, మాస్క్ వంటి వాటిని ధరించడం ఎంతో అవసరమని తెలిపారు. వంట చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని, వాడే పాత్రలు శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ఆహార నిర్వహణలో జాగ్రత్తలు : ఆహార పదార్థాలను సరిగ్గా నిల్వ చేయడం, వేడి, చల్లని పదార్థాలను వేర్వేరుగా ఉంచడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఆహారాన్ని సరిగ్గా వండడం, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, ఏబీసీడీఓ రవీందర్, ట్రైనర్ వేణుగోపాల కృష్ణ, కుక్ లు, వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

- కాఫెడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహణ



**వెంకటాపురం,ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :**కాఫెడ్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఘనంగా ప్రారంభించారు.సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కాఫెడ్ ఎన్జీవో సంస్థ కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్,కమ్యూనికేషన్ స్కిల్స్ నైపుణ్యాలను పెంపొందించి యువత బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయనున్నాయని అన్నారు.ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణలో భాగంగా 4వ బ్యాచ్ ఏప్రిల్ 10వ తేదీ నుండి ప్రారంభం కానుందని తెలిపారు.మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా ఈ టైలరింగ్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం,ఇంగ్లీష్ మాట్లాడే నైపు ణ్యం,కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని,ఈ శిక్షణలు యు వతకు ఉద్యోగ అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మార్పుకు దారి తీస్తాయని అభిప్రాయపడ్డారు.యువత అధిక సంఖ్యలో హాజరై ఉచితంగా అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ ఎన్నారెడ్డి,కాఫెడ్ డైరెక్టర్ లుర్దు రాజు,బ్రదర్ బాబు,కో-ఆర్డినేటర్ హనుమంతు,టైలరింగ్ ట్రైనర్ సుజాత,కంప్యూటర్ ట్రైనర్ కృష్ణ,పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యారు.

## పలు సమస్యలపై జిల్లా అధికారులకు వినతి

- సురవీడు గ్రామపంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్



**వెంకటాపురం,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇర్ప మురళి,ఉపసర్పంచ్ కొర్స మురళీకృష్ణ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలపై సోమవారం జిల్లా అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సురవీడులో నూతన హెల్త్ సబ్ సెంటర్,సురవీడు కాలనీలో నూతన అంగన్వాడీ భవనం,కే కొండాపురంలో నూతన పాఠశాల భవనాలను మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు.పంచాయితీ పరిధి గ్రామాలలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరారు.

## గోదావరిలో యువకుడు గల్లంతు?

**మంగపేట ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి:**మండలంలోని పోద్మూరు పుష్కరఘాట్ వద్ద ఓ యువకుడు గల్లంతయినట్లు తెలిసింది. వివరాలు ఇలా ఉన్నాయి మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన రాజుకుమార్ అనే యువకుడు తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన రాజుకుమార్ తాను చనిపోతానని సెల్ ఫోన్ లో వాట్సాప్ మెసేజ్ పెట్టి ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనుమానంతో పోద్మూరు సమీపంలోని పుష్కరఘాట్ వద్ద గాలిస్తుండగా యువకుడి చెప్పులు, బ్యాగు, సెల్ ఫోన్ లభ్యమయ్యా యి. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు పుష్కర ఘాట్ వద్ద గల గొదావరిలో గజ ఈతగాళ్లతో రాజుకుమార్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# గిరివాణి, ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60
- ప్రజావాణి కార్యక్రమానికి 32.
- జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి**

గిరివాణి, ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా,ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60, ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, డి డి జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత బోరుకు కొత్త రంగు బిఆర్ఎస్ ప్రచారంపై ప్రజల ఆగ్రహం

- అభివృద్ధి లేక అతి ప్రచారం
- లక్ష్మణ్ బాబు పై విమర్శలు
- సోషల్ మీడియాలో డబ్బా ప్రచారం
- కొండాయి కొత్తూరు ప్రజల అసహనం
- నిజాలు దాచిపెట్టి ప్రచారం
- మాజీ ఉపసర్పంచ్ కుర్సం మహేష్



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** గ్రామాల్లో నిజమైన అభివృద్ధి జరుగుతుండగా పాత బోరును కొత్తగా చూపిస్తూ బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం హాస్యాస్పదమని కొండాయి మాజీ ఉపసర్పంచ్ కుర్సం మహేష్ విమర్శించారు.అభివృద్ధి లేకపోయినా అతి ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని, వాస్తవాలను దాచిపెట్టి భ్రమలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు.అభివృద్ధికి మద్దతు ఉంటుందని, కానీ అవాస్తవ ప్రచారం చేయవద్దని హెచ్చరించారు.

## ఎన్యుమరేటర్లకు బదులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలను సూపర్వైజర్లుగా నియమించాలి

- తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన పత్తి నర్సింహారెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**రానున్న జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లను ఎన్యుమరేటర్లకు బదులుగా సూపర్వైజర్లుగా నియమించాలని పాపయ్యపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి నర్సింహారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన చెన్నారావుపేట తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనాభా సేకరణలో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు ప్రతి 800 మంది జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను, ప్రతి ఆరుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్‌ను ప్రభుత్వం నియమిస్తోందని తెలిపారు. ఈ ప్రక్రియలో అనుభవజ్ఞులైన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల సేవలను సూపర్వైజర్లుగా వినియోగించుకోవడం వల్ల సర్వే పారదర్శకంగా వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.మే 11 నుంచి తొలి దశ జనగణన జనగణన ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ మూడవ వారంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 11 నుంచి జూన్ 9 వరకు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పట్టణాల్లో తొలి దశ గృహ గణన సర్వే జరగనుంది. ఈ కీలక బాధ్యతల్లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 వ డివిజన్లో, చింతల్ పోచమ్మ గుడి ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కీర్తి శేషులు శ్రీ కైరాంకొండ నారాయణ స్వామి బీజేపీ తరపున మూడు సార్లు కౌన్సిలర్గా సేవలందించిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆయన బీజేపీలో సేవలందించిన కాలంలో సుమారు ఇరవై సంవత్సరాల క్రితం పార్టీకి సేవ చేసిన సీనియర్ కార్యకర్తలు మరియు నాయకులను ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రజలకు చల్లా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనపాటి ఎల్లయ్య, కొప్పుల శ్రీనివాస్, బంక రాజకుమార్, శాకమూరి నవీన్, అకరపు శేఖర్, తాటికొండ వెంకటేశ్వర్లు, మనపాటి నవీన్, మేడిశెట్టి శివకుమార్, బోయిన భాను, ఎండి ఫెరోజ్, అన్వర్, చామంతుల కృష్ణ, పెసారు వెంకన్న, పైడి, రాజేందర్, గరే యాకన్న, అనుమానుల బిక్షపతి, కుసుమ రమేష్, కనుకుంట్ల రాజేందర్, వనం మహేష్, వనం కుమారస్వామి, యాదగిరి, కాగితాల వినయ్, పంజాపోయెనా దేవేందర్, అజమేరా వీరన్న, జహూర్, రాములు, గుండేటి వీరాస్వామి, రాగూపతి, రమేష్, కృష్ణ మరియు డివిజన్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐటీడిఏ.పి ఓ గా ఐఏఎస్ అధికారి నీ నియమించాలి



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోనీ ఐటిడిఏ కొమరం భీమ్ అవరణంలో సోమ వారం ములుగు జిల్లా తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు పొడెం శోభన్ అధ్యక్షతనా తుడుం దెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశం ను ఉద్దేశించి మాట్లాడుతూ తుడుందెబ్బ జాతీయ నాయకులు పొడెం బాబు మాట్లాడుతూ ఐటిడిఏ ఏటూరునాగారం పి ఓ గా చిత్ర మిశ్రా బదిలీ కావడం జరిగింది తరువాత సుమారు గా రెండు నెలల నుండి స్థానిక పీ ఓ లేనందున ఇంచార్జి పి ఓ గా జిల్లా కలెక్టర్ ఐ టి డి ఏ నిర్వహణ చేస్తున్నారు.దీని వల్లన్న మారుమూల అధివాసి ప్రజల సమస్యలకు అందుబాటులో ఉండలేక పోతున్నారు. స్థానిక పి ఓ లేనందున సమస్య లతో ఐ టీ డి ఏ కి వచ్చినా అధివాసి ప్రజలు నిరుత్సాహం తో తిరిగి తమా మారుమూల గ్రామాల వైపు వెల్లి పోతున్నారు వెంటనే ఐ ఏ ఎస్ అధికారిని పి ఓ గా నియమించాలి అని డిమాండ్ చేస్తున్నారూ ఈ కార్యక్రమంలో అధివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిసే బాలకృష్ణ ఏ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ . ఏ ఎస్ యూ రాష్ట్ర నాయకులు కబ్బాక లక్ష్మణ్ తుడుందెబ్బ నాయకులు జజ్జరి శ్రీధర్ తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు వంక నరేష్ తదితరులు పాలుగొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దిపై ఆరోపణలు అర్థరహితం

- బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ మండిపాటు



**చెన్నారావుపేట ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**

నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కంది కృష్ణారెడ్డి రాజకీయ లబ్ధి కోసమే విమర్శలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.

**అప్పట్లో కొబ్బరికాయ కొట్టింది మీరు కాదా?**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంది కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని మురళి నాయక్ గుర్తు చేశారు. అప్పట్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి గ్రామాల్లో పర్యటించి, శ్రీలక్ష్మి బోర్ వెల్స్ ద్వారా 142 బోర్లు వేయించినప్పుడు కృష్ణారెడ్డి స్వయంగా కొబ్బరికాయలు కొట్టారని వెల్లడించారు. అప్పుడు లేని అభ్యంతరం, అవినీతి.. ఇప్పుడు అధికార పార్టీలోకి వెళ్ళగానే ఎలా కనిపిస్తోందని నిలదీశారు.

**రూ. 93 లక్షలు.. రూ. 15 కోట్లు ఎలా అయ్యాయి?**

లెక్కల్లో కాంగ్రెస్ నేతలు మాయాజాలం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2016-17లో వేయించిన బోర్లకు సంబంధించిన బిల్లు సుమారు రూ. 93 లక్షలు మాత్రమేనని, కానీ కృష్ణారెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కలిసి దానిని రూ. 15 కోట్లుగా ఎలా చిత్రీకరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు.

**బాధితులను ఆదుకోవాల్సింది పోయి.. బురదజల్లుతారా?**

ప్రభుత్వాలు మారినా పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని మురళి నాయక్ స్పష్టం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున, కృష్ణారెడ్డి చొరవ తీసుకుని ఆ పెండింగ్ బిల్లులను పాస్ చేయించి బాధితులను ఆదుకోవాలి తప్ప, గత ప్రభుత్వంపై బురదజల్లడం సరికాదని పలికారు. ప్రజలే బుద్ధి చెబుతారు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎవరికీ అన్యాయం చేసే వ్యక్తి కాదని, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన నాయకుడని కొనియాడారు. కక్ష సాధింపు రాజకీయాలు మానుకుని నిజమైన ప్రజా నాయకుడిగా వ్యవహరించాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం బిజెపి శ్రేణులు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బిజెపి పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీనదయాళ్ లను స్మరించుకున్నారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..నాయకులు,కార్యకర్తలు ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం మాట్లాడుతూ..1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు భారతదేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించడం వెనక లక్షలాదిమంది కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని అన్నారు.బిజెపి పార్టీ అధికారం కోసమే కాకుండా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని తెలిపారు.జాతీయవాదం సుపరిపాలన పార్టీకి మూల స్తంభం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బుల్లె సునీల్,సీనియర్ నాయకులు జల్లిగంపల లక్ష్మీపతి,మండల ఉపాధ్యక్షులు తోట సతీష్,మట్టి రమేష్,ప్రధాన కార్యదర్శులు సాధన పల్లి విజయ్ కుమార్,శ్రీ కిషన్,కార్యదర్శి రామిల్ల రాజు,నాయకులు తుమ్మ సర్వేస్,సోలం సంటి,సత్యనారాయణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**చెన్నారావుపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో బూత్ అధ్యక్షులు పడిందం హరికృష్ణ పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో బిజెపి పాత్ర కీలకమని, కార్యకర్తలే పార్టీకి బలమని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు మెంబర్ కోరే మల్లయ్య, సంకెళ్ల ఉప్పలయ్య, కరెడ్ల గణేష్, సదానందం, సతీష్, రాజు, రాజశేఖర్, రాకేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రజలందరూ ఆహార భద్రత నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ అన్నారు. సోమవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు.ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని,గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు. పాఠశాలలో వసతిగృహాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వేణుగోపాలరావు,ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్,డిఈఓ సిద్ధార్థ రెడ్డిఫుడ్ సేఫ్టీ జోనల్ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్ధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవుని ఆలయ నిర్మాణం కొరకు ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం

- మద్దులపల్లి గ్రామ సర్పంచ్ సరిత



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవునికి ఆలయం నిర్మించడం, అలాగే వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 6 వరకు జరుగు గోదావరి నది పుష్కరాలకు గోదావరి తీరంలో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ వినతిపై స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సంబంధిత సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం

- అవసరమైన సమయంలో అండగా నిలిచి తిరిగి నడిచేలా సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పొట్లపెల్లి సంతోష్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ బాధితుడిని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి బాధితుడికి అత్యవసర చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. కాలు ఫ్రాక్చర్ అయిన సంతోష్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి ఎముకలు సరిచేసే విధంగా చికిత్స అందించారు. ప్రస్తుతం బాధితుడు కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అలాగే వైద్య చికిత్స, మెడిసిన్ ఖర్చుల విషయంలో గుడ్ల దేవేందర్ దగ్గరుండి చూసుకుంటూ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితుడు కుటుంబ సభ్యులు మంత్రి సీతక్క కి, గుడ్ల దేవేందర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తమకు అవసరమైన సమయంలో అండగా నిలిచి తిరిగి నడిచేలా సహాయం చేసినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.

## రాయపర్తి మండలంలో దొంగల బీభత్సం

- మైలారం, ఆర్ ,అండ్, ఆర్ (శివ రామ పురం) గ్రామాలలో దోపిడీ
- తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్గా దోపిడి
- ఎస్సై ముత్యం రాజేందర్



**రాయపర్తి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం, ఆర్ అండ్ ఆర్ కాలనీ (శివరామపురం) గ్రామాలలో ఆదివారం రాత్రి తాళం వేసి ఉన్న ఇండ్లలో దోపిడీకి పాల్పడి భారీగా నగదు బంగారం వెండి ఎత్తుకెళ్లినట్టు స్థానిక ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు. మైలారం గ్రామం లో ఎలీసోజు యాదవా చారి ఇంట్లో చొరబడి 1 తులం బంగారం, 25 వేల రూపాయల నగదు దోచుకెళ్లారని అలాగే ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని మారిపెల్లి రామ్ రెడ్డి ఇంట్లో కూడా ఒక తులం బంగారం, 25వేల రూపాయల నగదు, రెండు వెండి రంగులు దోచుకున్నట్లు వారు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించి,కేసు నమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**చెన్నారావుపేట ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** అనారోగ్య సమస్యలు కంటిచూపు మందగించడంతో మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనాపురంగ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కనుగుల రమేష్ (50) వృత్తిరీత్యా రైతు. గత కొంతకాలంగా ఆయనకు కంటిచూపు సరిగా లేకపోవడంతో పలు ఆసుపత్రుల్లో చూపించుకున్నా ఫలితం లేకపోయింది. దీనికి తోడు ఇతర ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యారు.ఈ క్రమంలో ఈనెల 1వ తేదీ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఏప్రిల్ 5 ఆదివారం సాయంత్రం రమేష్ మృతి చెందారు. మృతుడి కుమారుడు సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

## నేరాల నియంత్రణ కోసం సిసీ కెమెరాలు ఏర్పాటు

- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ , ఎస్.ఐ చింత రాజు



**కొడకండ్ల, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** గ్రామంలో పోలీసుల సహకారంతో శాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ నేర రహిత గ్రామంగా కొడకండ్లను తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తున్నామని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను స్థానిక ఎస్.ఐ చింత రాజు గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత సతీష్, ఎస్.ఐ రాజు మాట్లాడుతూ ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సమాజ స్థాపనకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.పీ కార్యదర్శి ఆంజనేయులు, ఏ.ఎస్.ఐ కత్తి రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ ఎం.డి షన్న, వార్డ్ సభ్యులు నవీన్, అందె అరుణ్, వెంకన్న, ప్రేమలత ధర్మేందర్, అండాలు వెంకన్న, పద్మ సాయి , దుర్గా సాయి, టెక్నిషియన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వంటింట్లో ప్రమాదం.. చికిత్స పొందుతూ మహిళ మృతి




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** వంటగదిలో జరిగిన ప్రమాదంలో తీవ్ర కాలిన గాయా లకు గురైన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వరంగల్ మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధి రామన్నపేటకు చెందిన పసునూటి జ్యోతి (45) గృహిణి మార్చి 23న ఇంట్లో వంట చేస్తుండగా టర్పెంటైన్ ఆయిల్ ఉన్న పాత్ర అనుకోకుండా కిందపడటంతో మంటలు చెలరేగాయి. దీంతో ఆమెకు ముఖం, ఛాతి భాగాల్లో తీవ్ర కాలిన గాయాలు అయ్యాయి. గాయపడిన జ్యోతిని కుటుంబ సభ్యులు తొలుత ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో తిరిగి ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించారు. అయితే ఆరోగ్యం మరింత క్షీణించడంతో సోమవారం ఉదయం సుమారు 7:40 గంటలకు ఆమె మృతి చెందింది. ఈ విషయంపై మృతురాలి సోదరుడు నిడిగొండ రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, అనంతరం పోస్టు మార్టం పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

# హరితహారం చెట్ల నరుకుడు.. బాధ్యత ఎవరిది..?

- చెట్లు నరికేది ఎవరు..? మౌనం వహించేది ఎవరు..?
- విద్యుత్ పనుల పేరిట పచ్చదనానికి కోత..!
- అభివృద్ధి పేరుతో చెట్ల విధ్వంసం.. అధికారులు ఎక్కడ..?
- హరితహారం చెట్లు నేలమట్టం.. అనుమతులు ఎవరు ఇచ్చారు..?

**పర్వతగిరి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని జమాల్‌పురం క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం పరిసరాల్లో నిర్మించనున్న సబ్‌స్టేషన్‌కు సంబంధించిన విద్యుత్ లైన్ల పనుల పేరుతో హరితహారం కింద నాటిన చెట్లను విచక్షణ రహితంగా నరుకుతున్న ఘటనపై మండల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. జమాల్‌పురం నుంచి గుంటూర్ పల్లి, తండా క్రాస్ రోడ్ వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల మధ్యలోనే విద్యుత్ స్తంభాలను నాటుతూ, అడ్డంగా ఉన్న చెట్లను పెద్ద ఎత్తున తొలగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పాత విద్యుత్ స్తంభాల పక్కనే ఏర్పాటు చేయాల్సిన కొత్త స్తంభాలను 10-12 అడుగుల దూరంలో వేయడం వల్ల అవసరం లేకుండానే మరిన్ని చెట్లు నష్టపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కోట్ల రూపాయలతో అమలు చేసిన హరితహారం కార్యక్రమం లక్ష్యాలను ఈ చర్యలు ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో



పలు కీలక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. చెట్ల నరికివేతకు అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నారా? పర్యావరణ నిబంధనలు పాటించారా? పాత స్తంభాల పక్కనే ఏర్పాటు చేయవచ్చిన చోట కొత్త స్తంభాలను దూరంగా వేయడానికి కారణమేంటి? అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ పని అంటూ తప్పించుకుంటుండగా, కాంట్రాక్టర్ మాత్రం అధికారుల ఆదేశాలు అంటూ బాధ్యతను మళ్లిస్తున్నాడు. దీంతో చెట్ల నరికివేతకు అసలు బాధ్యత ఎవరిదన్నది స్పష్టత లేకుండా పోయింది. రెండు గ్రామ పంచాయతీల పరిధిలో భారీగా చెట్ల నరికివేత జరుగుతున్నప్పటికీ, స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజల ఆస్తిగా భావించే చెట్లను నరుకుతున్నప్పటికీ ప్రజాప్రతినిధులు మౌనం వహించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతను వెంటనే నిలిపివేయాలి, జరిగిన నష్టంపై పూర్తి స్థాయి విచారణ జరపాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి. విద్యుత్ సదుపాయాల విస్తరణ అవసరమే అయినప్పటికీ, పర్యావరణ పరిరక్షణను విస్మరించడం సమర్థనీయం కాదని మండల ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిల్ల పంపిణీ




**కొడకండ్ల, ఏప్రిల్ 06 ( ప్రజాజ్యోతి ) :** మండలంలోని మొండ్రాయి ఉన్నత పాఠశాలలో చదువుతున్న బోడోనికుంట తండా కు చెందిన బాలికలు నిత్యం కాలి నడకన రావడం అనేక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గిరిజన బాలికలకు ఉచితంగా 10 సైకిల్లను అందింజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గునిగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థిని లు విద్య కు దూరం కాకూడదనే మంచి అభిప్రాయంతో బాలికలకు సైకిల్ లు అందచేసిన రోటరీ క్లబ్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు దికొండ నరసింహారావు, ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి అశోక్ రెడ్డి, బూర్గుల ఫౌండేషన్ అధ్యక్షుడు బూర్గుల కమలాకర్, బోడోని కుంట సర్పంచ్ బానోత్ రవి, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద సోమ వారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ గాడిచర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వావిలాల జనార్ధన్ (దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు) పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారత్ మాతా కీ జై నినాదాలతో పాటు పార్టీ సిద్ధాంతకర్తలు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయలను స్మరించుకున్నారు. సేవా కార్యక్రమాలు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యకర్తలు స్వీట్లు పంచుతూ ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజలతో మమేకం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య నాయకుల ప్రసంగం నాయకులు మాట్లాడుతూ, “1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం వెనుక లక్షలాది కార్యకర్తల త్యాగాలు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ‘అంత్యోదయ’ లక్ష్యంతో దేశం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. జాతీయవాదం, సుపరిపాలనే మన పార్టీ మూలస్తంభాలు” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల హరిబాబు, జిల్లా కౌన్సిలర్ వీనుకోళ్లు చక్రవర్తి, మాజీ మండల అధ్యక్షులు దుర్గం దుర్గారావు, మండల ఉపాధ్యక్షులు పలక గంగ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఆతుకూరి ప్రేమలత, ఓబీసీ మండల అధ్యక్షులు కందగట్ల రమేష్, మండల నాయకులు బొల్లె శీను, లొట్టపిట్టల అజిత్, మహిళా నాయకురాలు మలకం స్వరూప, పలక మమత, రవళి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ గా జన్ను రవి

- జిల్లా కలెక్టర్ ను కలిసిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ గా జన్ను రవిని జిల్లా అధికారులు ఎన్నికయ్యారు. కాగా అంబేద్కర్ ఉత్సవ కమిటి సభ్యులు సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకరను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు.ఈనెల 14న జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. అనంతరం కమిటి సభ్యులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి కొమురయ్యను శాలువాతో సత్కరించి పూల బోకే అందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జన్ను రవి.వైస్ చైర్మన్ రొంటాల బిక్షపతి.బుర్రి సతీష్.ఓరుగంటి అనిల్,కమిటి సభ్యులు లాదేళ్ల అశోక్,మరాఠి రవీందర్,మాదారపు రాజు. ఆలువాల రాజు కుమార్. కాడపాక శ్యామ్.కనకం దేవ దాస్.మాట్ల సంపత్.సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ నేత గోపాల నవీన్ రాజు..

- క్షతగాత్రులను స్వయంగా ఆసుపత్రికి తరలించిన నవీన్ రాజు
- మానవత్వం చాటుకున్న మంత్రి కొండా సురేఖ అనుచరుడు





**సంగెం,ఏప్రిల్06(ప్రజాజ్యోతి):** వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారి పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు,మంత్రి కొండా సురేఖ మురళి దంపతుల ప్రధాన అనుచరులు గోపాల నవీన్ రాజు తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఘటన వివరాల్లోకి వెళ్తే:వరంగల్ హనుమాన్ ఆలయం సమీపంలో ఒక ఆటో మరియు కారు బలంగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారు తీవ్రంగా గాయపడి రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్నారు.అదే సమయంలో తన వాహనంలో ఆ మార్గం గుండా వెళ్తున్న గోపాల నవీన్ రాజు,ప్రమాదాన్ని గమనించిన వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి బాధితుల వద్దకు చేరుకున్నారు. స్థానికుల సాయంతో క్షతగాత్రులను హుటాహుటిన తన వాహనంలోనే సమీప ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి వెళ్లిన అనంతరం అక్కడి వైద్యులతో మాట్లాడి,బాధితులకు అత్యవసర వైద్యం అందించాలని,మెరుగైన చికిత్సలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని కోరారు.బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్నవారిని చూసి వెళ్ళిపోకుండా,తక్షణమే స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడిన గోపాల నవీన్ రాజు సమయస్ఫూర్తిని మరియు సేవా గుణాన్ని స్థానికులు మరియు బాధితుల బంధువులు కొనియాడారు.

# ఇంటర్ అడ్మిషన్ డ్రైవ్ ప్రారంభం

- విద్యార్థులను ఆహ్వానిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం ప్రత్యేక అడ్మిషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ సూచనల మేరకు లెక్చరర్లు మామిడి శంకర్ . మద్రి రాంబాబు విద్యార్థులు, తల్లిదండ్రులను కలుస్తూ అడ్మిషన్లపై అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడం వల్ల ఈ విద్యాసంస్థకు మంచి పేరు వచ్చింది. నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పూర్తిస్థాయి సదుపాయాలు కలిగి ఉండటం ఈ కళాశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. కళాశాలలో సైన్స్, ఆర్ట్స్ గ్రూపులు అందుబాటులో ఉండటంతో పాటు, అనుభవజ్ఞులైన బోధక సిబ్బంది విద్యార్థుల అభ్యాసానికి పూర్తి సహకారం అందిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మెరుగైన మార్గదర్శకత్వం, క్రమబద్ధమైన పాఠ్య బోధన, ప్రత్యేక శ్రద్ధతో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా లెక్చరర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని వసతులను వినియోగించుకుని విద్యార్థులు మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. సమీప ప్రాంతాల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు.

# పేకాటరాయుళ్ళ అరెస్టు




**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 6,** సోమవారం ఎస్సై పోచంపల్లి సతీష్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్,రంజిత్ లు మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 3300 రూపాయల నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తొంగరి మోతిలాల్, కుమ్మరి రాము,ఆరెల్లి సతీష్, కంచర్ల నాగరాజు, కంచర్ల మధులపై దర్యాప్తు జరిపినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు

# వారాంతపు సంత ను ప్రారంభించిన సర్పంచ్ రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** గణపురం వారాంతపు సంత 2026 –27 ఆర్థిక సంవత్సరం సందర్భంగా నూతన టెండర్ పూర్తి కావడంతో సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. వారాంతపు సంత నూతన టెండర్ ను రూ.4 లక్షల 77 వేలకు మండల కేంద్రానికి చెందిన తిక్క సంపత్ దక్కించుకున్నారు. అందులో భాగంగా దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణు గోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్, దూడపాక శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, సైదులు పాష, ఎస్.కె జానీ పాష తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

- రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఎంజీఎం లో చికిత్స



**ఖానాపురం /ఏప్రిల్:6(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం వజిన పల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 19న ధర్మరావు పేటకు చెందిన పిల్లల రమేష్ తన ద్విచక్ర వాహనంపై నర్సంపేట వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొన్నాడు. ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి క్షతగాత్రుడు రెండు కాళ్లు విరగడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న బాధితుడు ఆదివారం మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. కాగా, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం అతడి పేరు అబ్దుల్ మజీద్ అమీన్, నిజామాబాద్ జిల్లా,పూర్తి వివరాలు తెలపలేదు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన స్నేహ ట్రాక్టర్ యూనియన్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** గణపురం మండల కేంద్రంలోని స్నేహ ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గణపురం నూతన ఎస్సై బోరగాల అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,ట్రాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొట్లూరి సురేష్,కమిటీ గౌరవ సభ్యులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి చింత నిప్పుల మధు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వర్ రావు




**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** గణపురం మండల నూతన తహశీల్దార్ గా సోమవారం అడ్లూరి రాజేశ్వరరావు పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన మధురకవి సత్యనారాయణ స్వామి ఇటీవల బదిలీలలో భాగంగా మహదేవపూర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో అడ్లూరి లక్ష్మణరావు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా తహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ లు దేవేందర్ రహమత్ పాషా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల చలో వరంగల్ మహాధర్నా విజయవంతం చేయండి



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ 07/04/2026 మంగళవారం అన్ని సంఘాల మద్దతుతో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే చలో వరంగల్ మహాధర్నా కార్యక్రమంలో కెటిపిపి లోని ఆర్టిజన్ కార్మికులు ఇదే చివరి అవకాశం గా భావిస్తూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుని హక్కుల సాధనలో భాగస్వాములు కావడం జరుగుతుంది . యాజమాన్యం ప్రభుత్వం స్పందించని ఎడల 08/04/2026 బుధవారం నుండి తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో ప్రతి ఒక్క కార్మిక సోదరులు సమ్మెలో తప్పనిసరిగా పాల్గొని విజయం సాధించిందివరకు పోరాటం చేయడం జరుగుతుందని కెటిపిపి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలియజేయడం జరిగింది.

# భూపాలపల్లి నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీరాజం




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 6.** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన తహసిల్దార్ల బదిలీలలో భాగంగా గోరి కొత్తపల్లి మండల తాహసిల్దారుగా పనిచేస్తున్న లక్ష్మీరాజం, భూపాలపల్లి మండలం కు బదిలీపై వచ్చిన సందర్భంగా సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తాహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అంజలి రెడ్డి, మండల గిరిధర్ రామస్వామి ,సీనియర్ అసిస్టెంట్ రాజు, జి పి ఓ లు బండి శ్రీనివాస్, ఇ. కృష్ణమూర్తి, దూలం కిరణ్ ,లావణ్య ,జితేందర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కౌన్సిలర్ గుజ్జ రాఘవరావు ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 3వ డివిజన్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండేటి లచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శిస్తూ మానవతా దృక్పథాన్ని చాటారు. మాజీ శాసనసభ్యులు శ్రీ ఆరూరి రమేష్ ఆదేశానుసారం 3వ వార్డు కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు బాధిత కుటుంబాన్ని కలుసుకుని సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తమకు సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్‌తో పాటు డివిజన్ నాయకులు ఐత ఎల్లయ్య, గబ్బేట బాబు, బాల్లే రమేష్, కొండేటి రాజు, ఎం.డి. మైబెల్లి, ఎం.డి. యాకుబ్ అలీ, కొండేటి భాస్కర్, కొండేటి శ్రీనివాస్, జలగం నర్సయ్య, జలగం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి స్పాట్ క్యాంపుల్లో ఉపాధ్యాయుల నిరసనకు పిలుపు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** పదవతరగతి పరీక్షల స్పాట్ మూల్యాంకన కేంద్రాల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ తెలిపారు. టీ టీ జేఏసీ, యూ ఎస్ పి సి, జెఎసిటిఓ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్‌లు ఆలస్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 మార్చిలో నిర్వహించిన ఎస్ ఎస్ సి స్పాట్ మూల్యాంకనానికి సంబంధించిన పారితోషికాన్ని వెంటనే చెల్లించాల్సిందిగా డిమాండ్ చేశారు. అలాగే 2024 అక్టోబర్‌లో నిర్వహించిన కుల గణనకు సంబంధించిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. గత ఏడు సంవత్సరాలుగా ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యూనరేషన్ పెంపు జరగలేదని, ఇదే సమయంలో ఇంటర్ మూల్యాంకనంలో రెండు సార్లు పెంపు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కనీసం 50 శాతం పెంపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సంవత్సరం స్పాట్ మూల్యాంకనానికి సంబంధించిన పారితోషికాన్ని కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. అదేవిధంగా పి ఆర్ సి నివేదికను తక్షణమే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులు ఐక్యంగా నిరసనల్లో పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని ఊటుకూరి అశోక్ పిలుపునిచ్చారు.

## ఘణంగా బీజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వాజేడు, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ మండల అ ధ్యక్షుడు పెద్ది జగపతి బాబు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పా ర్టీగా బీజెపి పార్టీ రూపుదిద్దుకోవడం చాలా సంతోషకరమని, కార్యకర్తలందరు సమిష్టిగా పని చేస్తే రాష్ట్రంలో బీజెపి అధికారంలోకి రావడం ఖాయమని అ న్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి పార్టీ మాజి మండల అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, సీనియర్ నాయకులు సాగి సీతారామరాజు, సంర్ర సోమరాజు, యా లం సుబ్బయ్య, ఎడ్జర్లపల్లి సర్పంచ్ అట్టం మమత, తదితరులు పాల్గొన్నారు.

# అతివేగాన్ని మందలించినందుకు గిరిజన యువకుడిపై దాడి

- కులం పేరుతో దూషణలు.. మహిళలపై కూడా ప్రతాపం
- మాకు ఎమ్మెల్యే అండ ఉందంటూ కాంగ్రెస్ నేతల బెదిరింపులు
- బాధితుడు అజ్మీర రాజు పరిస్థితి విషమం
- నిందితులను కఠినంగా శిక్షించాలని తండావాసుల డిమాండ్





**చెన్నారావుపేట ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో అధికార పార్టీ నేతలు సామాన్యులపై తమ ప్రతాపాన్ని చూపిస్తూ దౌర్జన్యానికి దిగారు. బైక్ వేగాన్ని ప్రశ్నించినందుకు ఓ గిరిజన యువకుడిపై కర్రలతో మూకుమ్మడి దాడికి పాల్పడటమే కాకుండా, కులం పేరుతో దూషిస్తూ బీభత్సం సృష్టించిన ఘటన బాపునగర్‌లో కలకలం రేపింది.వివరాల్లోకెళ్తే...బాధితుడు అజ్మీర రాజు తెలిపిన వివరాల ప్రకారం..అమీనాబాద్ గ్రామానికి చెందిన మంద శ్రావణ్ తన ద్విచక్ర వాహనంపై శంకరం తండా మీదుగా బాపునగర్ రోడ్డులో అతివేగంగా వెళ్తున్నాడు. అదే సమయంలో ఓ చిన్నారి రోడ్డు దాటుతుండగా, శ్రావణ్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఇది గమనించిన అజ్మీర రాజు..అంత వేగంగా ఎందుకు వెళ్తున్నావు? మెల్లగా వెళ్లవచ్చు కదా అని మందలించాడు. దీంతో ఆగ్రహానికి గురైన శ్రావణ్, రాజుతో వాగ్వాదానికి దిగాడు.విషయం అంతటితో ఆగకుండా శ్రావణ్ తన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలకు ఫోన్ చేసి రప్పించాడు. టవేరా వాహనాల్లో హుటాహుటిన వచ్చిన సర్పంచ్ ధారా రంజిత్, ఉపసర్పంచ్ బండి హరీష్, వార్డు మెంబర్లు సింగర బోయిన కుమార్, దయ్యాల రాజు, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మునుకుంట్ల రమేష్ తదితరులు రాజుపై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారనీ. అడ్డుకోవడానికి వచ్చిన మహిళలను సైతం చూడకుండా కొట్టారనీ. మాకు ఎమ్మెల్యే అండ ఉంది.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ లంబాడి కులం పేరుతో బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించారని బాధితులు రాజు తెలిపాడు.దాడిలో తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయిన అజ్మీర రాజును గ్రామస్తులు 108 వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గతంలో కూడా సూర్యాపేట తండాలో మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్, బండి హరీష్ తదితరులు గిరిజనులపై దాడులకు పాల్పడినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. తండావాసులు మండలంలో అధికార పార్టీ నేతల దందాలు,బ్లాక్‌మెయిలింగ్‌లు పెరిగిపోయాయని, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార గర్వంతో దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితుడికి న్యాయం చేయాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## సామాన్య పేద ప్రజలను బలి తీసుకుంటున్న గుడుంబా నాటు సారా మహమ్మారిని అరికట్టాలి

- మహమ్మారిని అరికట్టాలి
- గ్రామపంచాయతీ పాలకవర్గానికి వినతి పత్రం అందించిన యువత



**రాయపర్తి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రంలోని సామాన్య ప్రజలను బలితీసుకుంటున్నా గుడుంబాను (నాటుసారా ) అరికట్టాలి అని గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సోమవారం వినతిపత్రం అందచేసిన గ్రామ యువత.రాయపర్తి గ్రామంలో వాడ వాడలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు చేపట్టడం వలన యువత ఈ గుడుంబాకు బానిసలై పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతు అనారోగ్యానికి గురై చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. దీనివల్ల చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయి ఎంతో మంది మహిళలు వితంతువులు అవుతున్నారు, ఈ గుడుంబా వల్లన అనేక మంది పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారుతున్నారు, కుటుంబాలు చిద్ర మవుతున్నాయి .రాయపర్తి గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలను బలితిసుకుంటున్నా ఈ గుడుంబా( నాటుసారా) మహమ్మారిని పై అధికారుల దృష్టికి తిసుకెళ్లి వెంటనే అరికట్టి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దళితరత్న ఐత సంపత్ ,మాజీ ఉపసర్పంచ్ ఎండీ మహమూద్, యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు గారే వెంకటస్వామి యువజన సంఘాల నాయకులు గారే నరేష్ మరియు గారే విష్ణు, ఐత రఘువరున్ మరియు ఐత గౌరీ రాకేష్ మరియు ఐత గౌరీ సతీష్ పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా వికలాంగుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సలీం పాషా నియామకం



**హనుమకొండ, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సలీం పాషా నియమితులయ్యారు. సోమవారం హనుమకొండ జిల్లాలోని 29వ డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నియామకం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు ఇప్ప శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు బండి చక్రపాణి, భద్రకాళి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఓరుగంటి పూర్ణ, జిల్లా కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు సుతారి కళ్యాణి, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అలీమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇప్ప శ్రీకాంత్ మాట్లాడుతూ, సయ్యద్ సలీం పాషా గత కొంతకాలంగా దివ్యాంగులు మరియు మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. “స్ట్రీట్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్” కార్యక్రమం ద్వారా డివిజన్‌లలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించామని చెప్పారు.నూతనంగా నియమితులైన సయ్యద్ సలీం పాషా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్, జిల్లా అధ్యక్షుడు ఇప్ప శ్రీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బండి చక్రపాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని, సంఘ నియమ నిబంధనలకు లోబడి అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండి నిస్వార్థంగా సేవలందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బోనస్ డబ్బులు అందకపోవడం బాధాకరం

- **టి. అర్. పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 6** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజున రైతుల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని పలువురు రైతులు వర్షాకాలం వరి పంటకు సంబంధించిన బోనస్ డబ్బులు ఇప్పటివరకు తమ ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వారు పలుమార్లు వ్యవసాయ అధికారుల వద్దకు, బ్యాంకుల వద్దకు తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కలెక్టర్ గారికి కూడా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. దీనిపై రవి పటేల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సన్న వడ్ల పంటలకు క్వింటాల్‌కు ₹500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. రైతులను అధికారుల చుట్టూ తిప్పించడం అన్యాయం అని విమర్శించారు.జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి రైతుల బోనస్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా మరియు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు న్యాయం చేయడంలో విఫలమవుతోందని, ప్రకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని పంట పండించిన రైతులకు అధికారులు అన్యాయం చేయడంసహించబోమని రవి పటేల్ అన్నారు.

రైతులకు ఏ సమస్య వచ్చినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారం రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇచ్చిన గడువులో సమస్య పరిష్కారం కాకపోతే, టీఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని రవి పటేల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం బిజెపి శ్రేణులు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బిజెపి పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీనదయాళ్ లను స్మరించుకున్నారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..నాయకులు,కార్యకర్తలు ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం మాట్లాడుతూ..1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు భారతదేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించడం వెనక లక్షలాదిమంది కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని అన్నారు.బిజెపి పార్టీ అధికారం కోసమే కాకుండా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని తెలిపారు.జాతీయవాదం సుపరిపాలన పార్టీకి మూల స్తంభం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బుల్లె సునీల్,సీనియర్ నాయకులు జల్లిగంపల లక్ష్మీపతి,మండల ఉపాధ్యక్షులు తోట సతీష్,మట్టి రమేష్,ప్రధాన కార్యదర్శులు సాధన పల్లి విజయ్ కుమార్,శ్రీ కిషన్,కార్యదర్శి రామిల్ల రాజు,నాయకులు తుమ్మ సర్వేస్,సోలం సంటి,సత్యనారాయణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం కొత్త మోటార్ ప్రారంభించిన సర్పంచ్



**వెంకటాపూర్ ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లి గ్రామంలోని ఐదవ వార్డులో త్రాగునీటిని సరఫరా చేసే బోరు మోటార్ రిపేర్ కు రావడంతో త్రాగునీటి సమస్య ఏర్పడింది.విషయం తెలుసుకున్న వెల్తుర్లపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్ రావు ఐదవ వార్డు ప్రజల త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని వెల్తుర్లపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్ రావు సోమవారం కొత్త మోటార్ ను బిగించి ప్రారంభించారు. దీంతో ఐదవ వార్డులో త్రాగు నీటి సమస్య పరిష్కారం కావడంతో ఐదవ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గనవేణి స్వామి, వార్డు మెంబర్లు,ఐదవ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 6.** సోమవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న మాజీ ప్రధాన మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని, ఈ 47 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషి, శ్రమ, త్యాగాలు, పోరాటాల ఫలితంగా బీజేపీ ఈ స్థాయికి ఎదిగి, ఈ రోజు కేంద్రంలో అలాగే అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉందని పేర్కొన్నారు. ఈ స్థాయికి తీసుకువచ్చిన ప్రతి నాయకుడికి వందనాలు తెలియజేశారు.నేషన్ ఫస్ట్ – పార్టీ నెక్స్ట్ – సెల్ఫ్ లాస్ట్" అనే మహోన్నత నినాదంతో ప్రజా సేవే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుందని, అలాంటి మహత్తర పార్టీ అభివృద్ధిలో కీర్తిశేషులు శ్రీ చందుపట్ల జంగా రెడ్డి గారి పాత్రను స్మరించుకున్నారు. దేశంలోని 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న బీజేపీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సుపరిపాలన లక్ష్యంగా పార్టీ అనేక సంస్కరణలు చేపడుతూ, అంత్యోదయ సిద్ధాంతంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా కృషి చేస్తోందన్నారు. దేశాన్ని అవినీతి, బంధుప్రీతి, కులమత, ఓటు బ్యాంకు రాజకీయాల నుండి విముక్తి చేస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి విజన్‌తో రానున్న రోజుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ లు జన్నే మొగిలి గారు పార్లమెంట్ కొ కన్వీనర్ లింగంపల్లిప్రసాద్ రావు గారు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు దొంగల రాజేందర్ గారు పెండ్యాల రాజు గారు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి గారు,కార్యాలయం కార్యదర్శి వట్టం తిరుపతి గారు మీడియా ఇంచార్జ్ మునెందర్ గారు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్, జిల్లా నాయకులు పొన్నాల కొమురన్న,తుమ్మటి రాంరెడ్డి,తాటికంటి రవి కుమార్ గారు ,తాటికంటి రవికుమార్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య గారు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీగరాజుపల్లి కెనాల్‌లో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం..!

- **-కెనాల్‌లో మహిళ మృతదేహం వెలికితీత:ఆనవాళ్లు తెలిస్తే పోలీసులకు తెలపండి**
- **-సంగెం ఎస్సై వంశీకృష్ణ**





**సంగెం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామం వద్ద గల ఎస్సారెస్పీ కెనాల్‌లో సోమవారం సాయంత్రం ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది.కెనాల్‌లో మృతదేహం తేలుతుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సంగెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ టీమ్ సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయించారు.మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి వివరాలు వయసు:సుమారు 30నుండి35 ఏళ్ల మధ్య ఉంటుంది. దుస్తులు: పసుపు రంగు పంజాబీ డ్రెస్,ఎరుపు రంగు ప్యాంట్ ధరించి ఉంది. శరీర ఆకృతి:సుమారు ఐదు అడుగుల ఎత్తు,మెడపై నల్లటి మచ్చలు ఉన్నాయి.మృతురాలికి సంబంధించిన ఆనవాళ్లు తెలిసిన వారు వెంటనే సంగెం ఎస్.ఐ (8712685243)లేదాపోలీస్ స్టేషన్(8712685029)నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**చెన్నారావుపేట ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** అనారోగ్య సమస్యలు కంటిచూపు మందగించడంతో మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనాపురంగ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కనుగుల రమేష్ (50) వృత్తిరీత్యా రైతు. గత కొంతకాలంగా ఆయనకు కంటిచూపు సరిగా లేకపోవడంతో పలు ఆసుపత్రుల్లో చూపించుకున్నా ఫలితం లేకపోయింది. దీనికి తోడు ఇతర ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యారు.ఈ క్రమంలో ఈనెల 1వ తేదీ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఏప్రిల్ 5 ఆదివారం సాయంత్రం రమేష్ మృతి చెందారు. మృతుడి కుమారుడు సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా బీజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వాజేడు, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతి బాబు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజెపి పార్టీ రూపుదిద్దుకోవడం చాలా సంతోషకరమని, కార్యకర్తలందరు సమిష్టిగా పనిచేస్తే రాష్ట్రంలో బీజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి పార్టీ మాజి మండల అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, సీనియర్ నాయకులు సాగి సీతారామరాజు, సంద్ర సోమరాజు, యాలం సుబ్బయ్య, ఎడ్జర్లపళ్లి సర్పంచ్ అట్టం మమత పాల్గొన్నారు.